సుధాంజలి



వారణాసి
వేంకటేశ్వరులు



ప్రకాశకులు
వేంకట్రామ అండ్ కో — బెజవాడ.

తొలికూర్పు: 1945 జులై

మూల్యం : ముప్పావలా

*

జానకిరాం ప్రెస్, తెనాలి

మొ ద టి మా ట

మా సాహిత్యకుటీర ప్రచురణములలోని నా ఖండకావ్యాలు కొన్ని, క్రొత్త రచనలు మఱికొన్ని చేర్చిన కూర్పు ఈ సుధాంజలి. కవి, తన ఖండకావ్య శకలాలన్నీ ఒక గ్రంథరూపంలోకి వచ్చినప్పుడు సంతోషిస్తాడు. అట్టి మహదానందాన్ని కల్గించిన వదాన్యులు, వందనీయులు.

వెంకట్రామాకంపెనీ స్థాపకులు— శ్రీ ఈదర వెంకట్రావు పంతులుగారు నాకట్టి సంతసాన్ని కల్గించి, ఈ గ్రంథశ్రీదాతలైనందులకు వారు నాకు చిరస్మరణీయులు.

దీన్ని ఆమూలాగ్రంగా చూచి, వారి యభిప్రాయ మొకపద్యాన్ని వ్రాసి యిచ్చిన మధురభారతి—మాధవపెద్ది కవీంద్రులకు నా కృతజ్ఞత.

—ర చ యి త.

అ భి ప్రా య ము

తలపించె నది శరత్కాల రాకాచంద్ర
    చంద్రికా స్రుతసుధా సారధార,
కల్పించె దివిజగాంగ ఝరీ దరీ వరీ
    మళ మిళత్ప్రవన కుమారసేవ,
చుంబించె నవప్ఫుల్ల మాలతీకుసుమ శ
    య్యాసక్తి మిళిత నిద్రాసుఖమ్ము,
ప్రకటనంబొనరించె ప్రణవసీతారాఘ
    తారకబ్రహ్మ గాంధర్వగీతి
అట్టి దిట్టిది యనఁగ శక్యమ్ముగాని
హాయి గూర్చె "సుధాంజలి" నరయుకొలది
సార కవితావిశారద ! వారణాసి
వేంకటేశ్వర ! రచియింపు మింక నిటులె.

మధురభారతి - స్వయంవ్యక్త
మాధవపెద్ది బుచ్చిసుందరరామశాస్త్రి

శ్రీ దాత, శ్రీ ఈదర వేంకటరావుపంతులుగారు

శ్రీనాథ కవినాథు శీర్షాన నేమాత
డీనారటంకాల తీర్థమొసఁగె
పోతనామాత్యుని పూరింట నేతల్లి
కవితా సుధారాశి కరఁగిపోసె
కృష్ణరాయని జిష్ణుఖడ్గమ్మున
జయకంకణమ్ము నే జననితొడిగె
త్యాగరాజేంద్రు వక్త్రమ్ములో నేయమ్మ
కమ్మని యమృతమ్ము గుమ్మరించె
ఆజనని ఈదరకుల నీరజమిత్రు
కడుపవిత్రు వేంకటరాయ ఘనచరిత్రు
వితత సుశ్రీచిరాయురుపేతుఁ జేయు
అఖిల సౌభాగ్యకారిణి! ఆంధ్రవాణి!!

శ్రమముం జెంది స్వయంకృషిన్ సలిపి, విజ్ఞానమ్ము నార్జించి, ప్రాథమిక గ్రంథములుంచు కంపెనిఁ జిరస్థాయిన్ బ్రతిష్ఠించి, శ్రీసముపేతుండవునై, యశస్వివయి, ప్రజ్ఞాశాలివై, శీలివై విమలోదార గుణప్రదీపకుఁడవై వెల్గొందవే ధీమణీ!

అనవద్య ప్రతిభా విభాసమాన, నిత్యసత్య సౌశీల్య స
ద్గుణాలంకృతున, ధర్మకార్య విషయస్తోమాభిలాషున్మకున్
తెనుఁగుం జాత్యభిమాన పాలన మహోదీక్షానిబద్ధంబునకున్
నినుఁ బోలంగ వదాన్యవర్యుఁ డొకఁడేఁ గల్గఁ డాంధ్రస్థలిన్.

కొందఱి కుపనయనమ్ములు
కొందఱికి వివాహములును, గొందఱి విద్యన్
పొందుగ సమకూర్చితి వి
కుందుల యెడఁ దయ్యా! ధర్మగుణమున నెందున్ !

ఆంధ్రపత్రిక తోడ నమృతాంజనముతోడ
విఖ్యాతిఁ గాంచెను విశ్వదాత
బాలవిద్యావ్యాప్తిఁ బాటించి ధీరలు
'జ్ఞానదాత'ని కీర్తి బూనినారు
ద్రవిడ దేశమునందె తనధార్మికత్వమ్ము
హెచ్చుగా జూపె నాగేశ్వరుండు
యావదాంధ్రమె కాక అరవదేశముగూడ
తనివొందెడి ప్రశస్తి తతులచేత

ఇట్టి దాతఁడు లేడు _ఇంక మీకును జోడు
లేదుగా తెలుంగు వీడునందు
వితతధర్మమందు విస్తృతయశమందు
సోదర కులసింధు హిమకరుండ !

ఉపహారము

కిరణౌఘములయందుఁ బరగు రూపము నీవు
సుమ సమూహము నందు శోభ నీవు
అంతరిక్షమ్మున వ్యాపించినది నీవు
పవమానమున నుండు ప్రాణ మీవు
హైందవ వితతిలో నమరు జ్ఞానం బీవు
యవనులలో భక్తి యాదు వీవు
క్రైస్తవులందున గలుగు నమ్మక మీవు
సజ్జనావళిలోని సత్య మీవు
ఇట్లు వెలుఁగొందు నిన్ను నే నెట్లు గాంతు
విసిగి వేసారి శోధించి వేడినాను
దృశ్యమనోవాక్కుల నిను వీక్షింప నిడుము
దివ్య శక్తి దయాసింధు ! దీనబంధు ! !

దీనజనావనమ్ము భవదీయ వ్రతమ్ము సతమ్ము - మంచిదే
కాని, యొకప్పుడైన సహాకారము సేయవు భిక్షుకాళికిన్
గానుక నెద్దియుం గొనక - కావున నీవిధ మిట్టులుంచుమున్
నేను గ్రహించినాడ, నిఁక నిక్కముఁ దెల్పుదు నాగ్రహింతువే?
భిక్షాదానము సేయుమం చిపుడు నీవే కోరుచున్నాఁడ, వే
భిక్షం బేవిధి స్వల్పమాత్రమును వర్జింపంగ శక్తుండనా ?
దాక్షిణ్యంబున నీ వొసంగిన పదార్థంబింత భక్షింపుచున్
నాక్షుద్బాధను దీర్చుకొందునని అన్నా ! నే నివేదించెదన్.

* * *

ఈవు భిక్షార్థ మింటింటి కేగలేదె ?
బలిని మోసగింపవె లోకముల గ్రహింప ?
కమల దానముఁ గొనికాదె గజవరేణ్యు
మకరి, ఘోరబాధలనుండి మనిచినావు ?
శబరి బదరీ ఫలముల కాశపడ లేదె ?
తృప్తి పడవె బీదకుచేలు పృథుకములకు ?

* * *

ఇది వఱ కేదియో జరిగె నింక నిరాశను జేయనొల్ల నా
హృదయ మహాబ్ధిరత్నమును నిచ్చెద నీ కుపహార మిప్పుడే !
అది మలినావృతంబని మహాత్మ! గ్రహింపఁగ సంశయంబుఁ జెం
దఁ దగదు, నాఁటి యా భృగుపదప్రహారమ్మును జ్ఞప్తి చేసెదన్.

భరతమాత

దీనవై కడు నుదాసీనవై, స్వాతంత్ర్య
  హీనవై చింతింపఁ బూననేల?
భీరుతా, స్వేచ్ఛావిదూరతా సంతాప
  కారతా సుతులను గాంచనేల?
హేయమౌ, దుర్వ్యథా ప్రాయమౌ, సంకట
  దాయమౌ దాస్యమ్ము నీయనేల?
శ్రేయమౌ, సతతానపాయమౌ, యతి సుఖో
  పాయమౌ నైక్యమ్ము సేయవేల?
శాంతి సమకూర్పవేల? విశ్రాంతి నొసఁగ
వేల? ఘోర దారిద్ర్యమ్ము దోఁచవేల?
సుస్థిరోజ్జ్వల విభవమ్ముఁ జూపవేల?
వరసుశుభలక్షణోపేత! భరతమాత!!

హితబోధ

[ధనుర్యాగవ్యాజాన, బలరామకృష్ణుల బిలిపించి, చంపింపనెంచి పోనాజ్ఞ విడిన కంసునితో అక్రూరుడు—]

నిక్కార్థగఁ జెప్పెదు, జో
తిష్కుఁడవా యందువేమొ? తిరమిది విను సత్కా
యుష్కాలము దీర కతఁడు
నిష్కారణ వైరమూనుసే కృష్ణునితో!

సేవకుఁడైనవాఁడు తన చెప్పిన చొప్పునఁ జేయుసంచు, హిం
సావిషయాన్వితక్రియల నల్పుఁగఁ బొమ్మని చెప్పఁ జెల్ల, దే
భూవిభుఁడైనఁగాని - అది పోడిమికాదు - యశంబు రాదు, నే
నీవిధి స్వామిచెంత వచియించుట జేసిహితమ్ము నెంచియే!

దేవర కృత్యముల్ గనిన తీరని దుఃఖము కల్గు, సాధ్వియౌ
దేవకిదేవిఁ, బూజ్య వసుదేవుని, దైవసముండు తండ్రినే
ఆవిధి నుంచినాడ వకటా! చెరసాలను ప్రేమశేక; శ్రే
యావహమౌని బంధుగుల నారడిపెట్టుట కంస భూవిభూ!

లలనారత్నము నీ సహోదరి, కనక శ్లాఘ్యుండు నీ భావ - ఉ
జ్జ్వల విక్రాంతి వశీకృతాఖిల జగజ్జాలభ్య లీలాయుతుం
డలఘుండాయదువంశాతుంగుఁడు - శ్రీకృష్ణయ్యా ! వైరముఁ బూనఁగా
జలధింగాల్పఁ దృణాగ్నిఁ గాల్చుసరణిన్ సాధింతువిక్కార్యముల్.

పూతన నేరె దండధరు ప్రోలికి - ఆ శకటాసురుండు వి
ఖ్యాత బలుండుఁ జచ్చె నవురా ! ఘనవత్స తృణావర్తాసురుల్
సైతము మ్రందినారు, ఆగ సాహసుఁ డెవ్వఁడు కృష్ణు గెల్వగా
నీతఱి చేయఁగాఁ దగదు తెల్ల వృధాయని యెంచెదన్ ప్రభూ!

పాలు ద్రావెడినాడె బహుబలోపేతులా
యసురవీరుల నసిమసఁగినాడు
భయద శాపము బాఁబడి ప్రాకులై యున్న
గంధర్వ పుత్రులఁ గాచినాడు
దావ దహనకీల దహియింపఁ దరిజేర
లీలగా దిగమ్రింగఁ జాలినాడు
గోవర్ధనం బెత్తి గోగోప గోపికా
గణముల కరుణతో మనిచినాడు

అతఁడు సామాన్య బాలుఁడే - అఖిలలోక
జీవ సృష్టి స్థితి వినాశ కేళి కాక
నిఖిల తాపస దేవతానీక మెల్ల
సరని నుతియింపదే పరమాత్ముఁ డనుచు.

నాదు హితమ్మునైన నరనాథ! దయామతి చిత్తగింపు మా
శ్రీదయితుండె కృష్ణుఁడు, విశిష్టజగద్వ్యాలయేశుఁ డాతఁడే
నీదు పురాకృతమ్ము స్తవనీయము గావున నల్లుఁ డయ్యె - న
న్మోదమునొందిసఖ్యతనుబొందుము-చెందుమమందసౌఖ్యముల్

బలరామకృష్ణమూర్తులఁ
బొలియింపఁగ నెంచి, కంస భూమీపతి కే
వల మక్రూరుఁ బనిచె నని
తలపోతురు ముందు జనులు తథ్యము భూపా!

రానున్నది రాకుండదు
కానున్నది కాకపోదు కర్మమ్మున, నే
మైనను జనువాడ నిపుడె
పోనాజ్ఞ నొసంగు కంస భూవర చంద్రా!

మధుర సౌరభి

నాకు బాల్యమ్ము నుండియు నాణ్యమైన
తరు లతాదులఁ గొనివచ్చి తనరునట్లు
వనము పెంపొందఁ జేయుటే వాంఛ; కాన
నిపుడు వనసీమఁ గన నెంతొ యింపు గొలుపు.

అల్లి బిల్లిగ నల్లిన పల్లియలను
మల్లె తీవియ యొక్కటి మారుఁ బ్రబలుము
దాని 'వనశోభిని' యనుచుఁ దలఁతు నెపుడు
వనమునకు నెల్ల శోభయై తనరుకతన.

నా 'కుసుమవతి' యా లతామణికి మిగులఁ
బ్రోదిసేయును సతతమ్ము పొంగిపడుచు;
అంత నా 'వనశోభిని' యలరుచుండె
లలిత కిసలయమ్ముల చేత రమ్యముగను.

మంజులంబైన దళముల మధ్య మధ్య
జాలకంబుల నాలత చాలఁ దొడిగె
నందు నొక మొగ్గ మృదులమై యలరుచుంట
'మధురసౌరభి' యని 'కుసుమవతి' సతము
సరసు వాత్సల్యమునఁ జూచు సదయ సదియుఁ
జాబిలందుఁ జంద్రుఁడు వలె సొగసుమీఱె.

* * *

'మధురసౌరభి' వికసించి మాధురిమ
ళిత బహుళ పరిమళముల లీలఁజల్లె
దాని ధవళకాంతికి జగ్గు తరిగి తెలిగె
జలధరంబుల మాటునఁ జందురుండు.

ఉదయ భానుఁడు సుమకన్య హాయలుగాంచి
"ఔర ! ఈ పుష్ప సౌకుమార్య మనుపమిత"
యంచు హాగ్రించి తన కిరణాళి వలన
"శీఘ్రమేవ వివాహ సంసిద్ధిరస్తు"
యనుచు మనఃపూర్వ కాశీస్సు లందఁజేసె.

తన మహోపాత ఘాతముం దవిలియెంత
పవమునో యని తలపోసి పవనుఁ డపుడు
మలయ గంధంబు లెల్లెడ మలయఁజేసె
మధురసౌరభి భాగ్య మేమాత్రమొకొ-!

ఆకసమున నీలావంబున
కోకిల యొయ్యారంబు గాంచి కూరిమితోడ౯
ప్రాకట ప్రాశస్త్య స్వాగతమునఁ
జేకొని పాటం గడంగె జెలకం జవిగా౯.

పుష్పరసమును గ్రోలఁగ బుద్ధిపొడమి
నింగి నలవోక దిరుగాడు భృంగ మొకఁడు
సౌరభంబుల జొబ్బిల్లు చాయఁగాంచి
పుష్పకన్నియ యొడిఁబడెఁ బ్రమోదమునను.

వ్రాలఁ జనుదెంచు మధుకర వరునిఁ గాంచి
కనుల నానంద బాష్పముల్ గార్చెననఁగ
వెలయు పుష్పాళి యుబ్బునఁ జిలుకరించి
కలిత సుకుమార దరహాస కాంతులనఁగ
లలిత మృదు పత్ర కాంతుల నలరఁజేసి
యతిశయించు పరిమళ హాసరాజి
నెత్తి సుమకన్య స్వాగతం బిచ్చె నపుడు
ఆర్యులకు నేయు పరిచర్య లిట్లుకాదె!

మధురసాబ్ధి దరిఁజేరి మధుప మోజి
'ప్రేయసీ!' యని నీతి వేసా ప్రియములాడి
మరలవత్తు నటంచును మాట యొసఁగి
కదలి చనియె నెలమి మధుకర వరుండు
స్వార్థపరు లెల్ల రిట్టులే నలువుచుంద్రు.

మగిడి యేతెంతు నని పల్కి మధుకరుండు
మా గృహారామ సీమకు మరలఁడాయె
నన్య సుమకన్య సంగమం బభిలషించి
మధుర సౌరభి మాటయే మఱచెనేమొ?

ప్రవిమల ప్రేమ సుఖమంచు భావమందుఁ
బొంగి పోయితి నేనెంతొ భృంగరాజ!
ఇంక విరహాంబునిధి నెట్లు లీదు దాన?
మారు బారికి నేలీల మనెదు దాన?
వకట! యీరీతి నలుపఁగా నగునె నీకు?

మరలఁ జనుదెంచనే లేదు మధులిహుండు
మధుర సౌరభి భావంబు మాఱలేదు
మానసమ్మునఁ బ్రియు పూజ మానలేదు
మధుకరాగమ కాంక్షయు మాయ లేదు.

అగ్గలంబైన ప్రణయంబు నణఁచి, యణఁచి
చంచరీకుని హృదయాన నెంచి యెంచి
కుంది - కృశియించి - నెత్తావిఁ గోలుపోయి -
వ్రాలి వత్తయై - సుమకాంత రాలిపోయె.

కుసుమ గీతి

ఆ ప్రశాంత వసంత దినాంతమందు
నవ నవోన్మేష సుశ్రీని సవదరించి
మృదు మధూలికా తల్పమ్ముఁ బదిలపఱచి
మధు మరంద సౌరభముల మలయఁజేయు
రాగరంజిత లావణ్య రాశియైన
అమర సుమ సౌకుమార్యంబు ననుభవింప
కేల నైరాశ్య మొందెదు భృంగరాజ!
హేయ మౌనె మధుపాన మెవనికైన?

కోమలము లైన రేకులు కోలు పోయి
పట్టు వలె నొప్పు పుప్పొడి వట్టి పోయి
కమ్మ పూఁదేనె నెత్తావి కగ్గి పోయి
వన్నె చిన్నెల తీరెల్ల విన్నఁ బోయి

వాడి వత్తయి బొత్తుగా వాలి పోయి
నవయు పువ్వుపైన నీ వింత నవుపుఁ జెంది
జమలి ముక్కాలిరాయఁడా ! చనెద వేల ?
ఎండ మావుల లోన నీటిఁగనుటకయ్యా ?

* * *

సాంధ్య గీతాలు ఖగతతుల్ పాడుచుండ
మంజులవు సంజ కెంజాయ మెఱయు వేళ
అతి మనోహర సురభిళాంచితస్ఫూర్తి నానుచు
మించు సింగారమున వికసించినావు.

లోక మోహన మైన నీ రూపు రేఖఁ
గని విలాస వాసనమున భృంగముల గములు
మధుర ఝుంకృతుల్ సలుపుచు మసలుచుండె
నీ నవ పరిమళంబుల నిఖిల దిశల
గదలుకొనఁ జేయుచున్నాఁడు గంధవహుఁడు.

షోడశ కలా ప్రపూర్ణుఁడౌ సోము గూడి
సుర సుఖానంద మొందఁగఁ జూచినావు
కాని, యానిశ పరిపూర్ణ గ్రహణమమ్మ !
నిరుపమ సుకుమారి ! కుముదినీ కుమారి !!

నీ నిరాశావదనము నే గానలేను
వేడి నిట్టూర్పు గాడ్పులు విడువఁబోకు;
నీ వగవు పెడందను గాంచి నే సహింపఁ
గన్ను దోయిని బాష్పాలు కార్చఁబోకు.

రాగ సంఘర్షణమ్మున రాజిరాజి
భావ మందు రగుల్కొన్న భావ వహ్నిఁ
దూలు కన్నీటి ముత్యాల మాల - అతని
మెడను వేయు నీ వ్యథ యడఁగునేమొ !

అనాఘ్రాతము

అది యొక గ్రీష్మప్రాంత వనాంత సీమ
సమయమా - వసంతప్రభాతము - దినేశుఁ
డరుణ కిరణాంచలోఁ జాలావరణములకును
నవ వికాస మొసఁగుచున్నాఁడు మిగుల.

ఆ మనోహర విపిన వృక్షమ్ము నంటు
చివురు మామిడి వృక్షమ్ము చెంత నొక్క-
లేగులాబి మొక్క - మనోజ్ఞలీల విరిసి
న, మనసమార సుందర సుమాననము - దాన.

తరువు చాయ నా చూచుచు నరసి; యొరసి
మృదు దళాలు రాల్చి - పరాగమెల్ల దుల్చి -
మధు సుధా ధారను విదిల్చి - శిథిల శుష్క-
వికృత రూపొందె... ఆ గులాబీ సుమమ్ము
దానిఁ గోయవచ్చితి నంచుఁ దలఁచె నేమొ!

అనాఘ్రాతము

"నీదు సుందరరూపు వర్ణింపఁ గోరి
గంపె డాశతో వచ్చిన కవినిఁ గాని
నీదు స్వాతంత్ర్యమును ద్రెంచి నన్నుఁ ద్రుంచి
అమ్మువాఁడను నే గాను నన్ను నమ్ము!

నీదు రసవిరాజిత రామణీయకమ్ము
నుంచి మంచి భావాల చిత్రించుపొంటె
నరుగుదెంచిన శిల్పిసోదరుఁడఁ గాని
ప్రేయసికి నిన్ను బహుమతియిచ్చు ప్రియుఁడఁ గాను.

బహు మనోహర భవదీయ భావగీతి
పాడవచ్చిన గాయకవరుఁడ గాని
నీదు యౌవన సర్వస్వమ్ము నే హరించు
స్వార్థపరుఁడైన మధుకరవరుఁడ గాను.

నీదు లావణ్యతా సౌరభాదులఁ గని
మురిసిపోవు రసజ్ఞ శేఖరుఁడ గాని
పుష్పలావికా రూపానఁ బొరిగొనంగ
పయనమా కటికి కసాయివాడఁ గాను.

వివిధ తరుకుంజ పుంజ శోభితవనాన
లీలగ శకుంత సంతతు లాలపించు
భవ్య ప్రాభాత గీత నిస్వనము వినుము
తామసిని గడచిన ఉషోదయము గనుము.

తరణి కిరణాల గములు నీదరికి రాగ
తనరె నైగనిగ్యమ్ము నీ తనువునందు;
మోదమా, మోదు భూషణ భూష్య భావ
మును గనంగ సందియము నరివోలె నంచు.

అఖిల జన ప్రేమపాత్రమై యలరుదీవు
లేనిచో వనసీమనే లీనమగుదు
త్వాదృశుల జన్మ దాతయె ధన్యతముఁడు
నిశ్చయముగఁ జిరస్మరణీయుఁ డతఁడు.

లలిత సుకుమార లావణ్య విలసితాంగి!
నిరుపమ ప్రణయ నిధాన! నిర్మల స్వ
తంత్ర వాంఛా హృదయ! భారతక్షితి కిఁక
నెప్పుడు నినుఁబోలు కన్యల నీశ్వరుండు."

అని మనంబున సంతసం బంది, దాని
సుస్వతంత్ర భావమునకు చోద్య మంది,
ప్రణయ రహిత సౌందర్య పిపాసఁ గాంచి
ఇది యనాఘ్రాత సుమ మంచు నెంచినాను.

కుటీర కుసుమము

కోమలములైన రేకుల గుబులుగొలిపి
మృదు పరాగంబు మోపుగాఁ బాదువుసేసి,
మధు పరిమళ పంక్తుల మలయఁ జేసి,
యిచ్చ దీరఁగ వికసింతు నిచట నేను.

అనుపమ దివ్య సోన్మదం
బున నీ నిర్జన కుటీరమును సురభిళితముం
బొనరింతును 'స్వాతంత్ర్య' స
దన' మై వెలయుంగ, నందె ధన్యత గందుఁ.

భ్రమర సంశోభి తారామ దేశంబుల
    వసియింప నించుక వాంఛ లేదు
అమర కన్యా భూషణములలో గ్రుచ్చఁగాఁ
    బడవలె ననెడి భావంబు లేదు

ప్రియహారమునఁ జేరి ప్రియునిచే మోహింపఁ
జేయఁగా వలెనన్న చింత లేదు
కువలయాధీశుల కుణపమ్ములను జల్లఁ
బడఁగా వలె నటంచు భ్రాంతి లేదు
దేవతా శిరోభరణమై తేజరిల్లఁ
బడెడు భాగ్యంబుఁ బొడఁ గాంచి భావమందు
గర్వమును జెందఁగా నాకు కాంక్ష లేదు
లేదు పరతంత్రతా వాంఛ లేశమైన.

కూరిమి మీఱ నేఁడె ననుఁగోసి మనః పరితోషితుండవై
భారతమాతృ సేవ నెడఁబాయక పస్తులత స్వతంత్రతా
ధీరులు నేఁడు శీర్షములఁ దేఁకువతో బలిపెట్టనేగు నా
వీరుల మార్గమందుఁ బడవేయుము ప్రొక్కెదఁ దోఁటకాపరీ !

అతులిత సూక్ష్మ సౌరభ సుఖాస్పదమై కడు దుర్బలాంగ ని
ర్మితమగు నీ కుటీరమె సుమీ! మదికింపగు వాసనీకు; శో
భిత మొనరించి దీని సతిప్రేమ నిధానముగా రచింతు, నం
చితమగు మన్మనోగత వినిర్మల భావము సైతమద్దియే!

అమరు స్వతంత్రతా పథ విహారిణినై, యొకనాఁటికే కుటీ
రమునకుఁ గంఠహారముగ రాజిలి, స్వీయ నివాస భూమికే
మమత మదీయ సౌరభ సమాప్తము జేసి ముదమ్మునొంది, వి
శ్రమముగ నీ పవిత్రపు రజః పటలంబున లీనమొందెదన్.

మధుకర ప్రణయము

నిను మదిలోఁ దలఁప కమనీయ ముఖాంబుజ! యేదో చెప్పఁజా
లని ప్రణయప్రవాహము పరాపరిఁ బొఱఁ గవోష్ణమై, మనం
బున నొక దీర్ఘనిశ్వాసనముఁ వెడలింతు నదేయెడఁ వృథా
యని, యొక తేటి ప్రోలిన లతాంతమునఁ మకరందముండునే?

తోడిమ విడనాడి యొడిలోనఁ బడెదవంచు
నెంత యడియాస తోడనో యెంతుఁగాని
తోడిమ యూడిన సమయానఁ దొంటి నీదు
సౌకుమార్యము కొఱతయై చనునో యేమొ ?

తరుణి ! నీమనో వనసీమ విరిసినట్టి
ప్రేమ పుష్పమ్ము నాపైని విసిరినావు
మమత మీఱఁగ వాక్సుధా మధుర రసము,
హేమకలశానఁ బోసి నాకిచ్చినావు.

* * *

ఆరతనాల వీణవయి హాయిగఁ బాడుచునుంటి మస్వర
శ్రీ రమణీయ వైఖరులు చిందఁగ, నంత నపశ్రుతుల్ విపం
చీ రవమందుఁ గన్పడె నిసీ! యదియేలొ మదీయరాగ శృం
గార కలాకలాపము వికావికలయ్యెఁ గ్రమక్రమంబుగన్.

తన పొరపాటును వీణయె
కని సవరించుకొన నాదు గాంధర్వాలా
పన మృదులంబై, సుమనో
మనోహరంబై, వెలింగె మధుర శ్రుతులన్.

*　　　　*　　　　*

రుచిర శృంగార రేఖా స్వరూప మొకటి
నటయుచుంటి నేకాగ్రత నచట నేను;
ఆమనోజ్ఞ తనూలతి, కస్మదీయ
బాహు యుగళసీమను బెన వైచికొనియె.

ఆ తనువల్లరి స్ఫురిసినట్టి సుఖప్రసవామృతమ్ము నం
ప్రీతిగఁ గ్రోలి సుందర పరీమళముల్ జవిజూచు చుండుచో
నాతఁడె మధ్యమాంచిత దళాన్వృత దివ్య సుధామరంద ధా
రాతతి కొండయేటివడిఁ గ్రమ్ముకొనెన్ హృదయార్ణవంబులో.

తిరిగి యా పూవు తీయని తేనెసోన
లింక కొన్ని నిమేషములే కురిసినఁ
జాలు నా జన్మ ధన్యమై చను నటంచు
ప్రేమ వివశత గను నంతలో మెలకువ.

ప్రణయ పరిణామము

లలిత ముఖారవిందము విలాసము నిప్పకఁ జెప్ప, బాల కో
మల సహాకార పల్లవ సమానముగా నలిమై వెలుంగఁగా
వలపును సిగ్గునుం గలుగు భావపు బాల్యపుఁ బ్రేమ భాషణం
బు లెపు డెడందలో సమఞపుగా ఘటియింపవు లోలలోచనా!

ఆ కమనీయ సుందర ముఖాబ్జమునన్ జెవులందు వ్రేలు లో
లాకులు దివ్యకాంతి హృదయంగమమై, రమణీయ వైఖరిన్
జేకుర సేయు చెక్కిళుల సీమకు - ముంగురు టుంగరాలు, శో
భాకరమైన ఫాలమున నాటల నాడుచు నీటు గుల్కెడిన్.

*　　　　*　　　　*

'అది యొక యవ్వతంత్ర నిలయంబటు పైఁ బ్రణయానురాగముం
బొదవ రచింపనైన సమయోచితరీతి నచింపనైన, జం
కెదు కను ముగ్ధవా కతనఁ, గేవల రాగ కలావిలాసముల్,
పొదలును మన్మనమ్మునన-పూర్తిని జెందు టదెన్నడో కదా!'

అని తలంతును నే నవ్వు దివ్యసుమ బాల
వళిత స్నేహమై, ప్రణయమై, పరగి మనకు
తత్ప్రియ వల్లికా దోహదక్రియా వి
ధాన మొనరించె మా గృహోద్యాన సీమ.

'మనమున నింక నైన ననుమానము మానుము మామకీనస
త్ప్రణయ తరంగ డోలల విశాలముగా నిను నూతునో ప్రియా!
అని యలనాఁడు సుందరవసంత విహారము సల్పుచుండుచోఁ
జనువునఁ బల్కవే యొక వసంత ప్రశాంతి నిశాంత మందునన్.

*　　　*　　　*

ఒక ధరణీరుహాశ్రయము నొందిన వల్లి విస్పృడివ్వు, మా
మక బహుళాళయ ప్రతతి మాటను గాలె వచింపనేమొ ? ఆ
వికట విధాత వ్రాసె నపవేశము చేతను గోతివాత, నా
కక్కట కలిత సౌరభాభినవ క్రమ లతాంతమును జిక్కినట్లుగన్.

కలిత లతాంతగాత్ర! నవకంజ విశాల విలోల నేత్ర! నీ
వలఁపుఁ దలంపు నుస్థిర మహాత ముచుఁ దలంచి, భావమం
దలజడి వీకనాఁడు, నడియాన సెలంగు నటంచు నెంచ, నే
వలనఁ గలావిశారదవు భావ వికల్పన సేయ నెంచితో!

మూన వాంధ్ర బుధేంద్ర భావనీయ మనోజ్ఞ
　　నాటకమ్మును గాంచు నాఁటి గోష్ఠి,
ఒక రూపవాణిలోఁ బ్రకటీకృతం బైన
　　ప్రణయ భావముఁ జూచి పల్కినదియు,

గోదావరీ తీర కోమలోద్యాన వి
        లాస విహార సల్లాపనమ్ము,
శారద నిశ నొక్క సహకార తరు సమీ
        పము నందు సలిపిన భాషితమ్ము,

తలఁపు మిసుమంత - మన మనః ఫలకములను
వ్రాసి కొనమే యొక మధుర ప్రణయ గీతి?
చెప్పి వైచితి విపు నీ శిథిల హృదయ
మందు - తీర మేర్పడె ప్రణయాంబుధికి.

నాదు మనమ్ములోన జనమ్మును గాంచిన ప్రేమవాహిని నెం
తో దుడుకుందనమ్మునను ద్రోపుడు వెట్టు తరంగ మాలికా
పాదితమై నిరంతరము పాఱును, నేహముఁ జించి కొంచు నె
ట్టో దుము కగ్నిపర్వతము వోలె వికావిక లాడుఁ గోమలీ!

ఒక సుకుమారలతా సుమమ్ము, యోగ్యతఁ గల్గిన భృంగనాథు పొం
దక పరితాప మొందె విపినమ్మున వాడుచు లీన మొందు; వే
ఱొక మధుసౌరభ ప్రసవ మొప్పిన షట్పద మయ్యది గ్రహిం
చి తను ముదమ్ము నొందుఁ, బ్రతి జీవికిఁ గూడ ప్రమాణ మిద్దియే!

*   *   *

అతడు సన్యాసి యిపుడు - వేదాంతబోధ
సలుపు చున్నాఁడు జనులకు సాదరమున;
అన్య చింతలు లేవిప్పు డతని హృదిని
ముదురు తేజమ్ము మోమునఁ గుదురు కొనెను.

హృదీ!

నీలో నిద్దరు వ్యక్తులుందు రొకఁ డెంతే దుష్టవుం గోర్కులే
వేళఁ భావన సేయుచుండఁ దనలో వేఱొక్కఁ డాయోజనల్
హేలాప్రాయములోఁ దలంపఁదగదోయీ యంచు బోధించెడిన్
వాలాయమ్మిటులే యొనర్తురుగదా వాదోప వాదమ్ములన్.

ఉదయంబందున నుండి రాత్రి వఱకెన్నో కార్యముల్ నీవు సే
యుదు వందున్ ఘటియిల్లుగాదె దురితంబో పుణ్యమో రెంటిలో
'నిది హెచ్చైయది తగ్గె'యంచు మనసా యేనాఁడు యోజింపవే!
అది లేకుండినచో నధోగతియె సుమ్మా! నమ్ము మమ్మాటికిన్.

చక్కఁగఁ గర్మలన్ సలుపఁజాలక పోయిన నిద్రఁ జెందఁగన్
బక్కను జేరువేళ నయినన్ దలపోయఁగ లేవె భావమా!
మక్కువతోడ నొక్కపరి మాధవు దివ్యపదాంబుజంబులే
చిక్కఁగనుంగొనం దగిన సాధన మద్దియ కాఁ తలంపఁగన్.

హృదీ!

ప్రదినం గ్రమరీతిఁ దప్పకుండ కాని నిద్ర మేల్కాంచి, కా
ఫీ దేవాలయమునన్ భజియించి సేవల నిర్వర్తింప, వ
స్తే దీక్షంగొని [illegible] భజియించి రా
దే దేవాలయమేమునకే [illegible] హృదీ!

అరయుదువేని [illegible] సత్యాహా
[illegible] వాంఛచే
'దురితపుఁ [illegible] నున్ [illegible]'
బరగు' నటంచు నెంతవు [illegible] క్రియల్.

మనన! యుక్తానోక్తి [illegible] యేసియున్
మననము సేయుచుండు [illegible] త
మ్మున నసియించు [illegible] బ్రా
హ్మణుని విధాన సేవ [illegible] చెందిలో.

ఇతరున కొక్కమేలు [illegible] గాని దాని నే
గతినయినం [illegible] సేయుచుండు, వే
ల తగని కార్యముం దప్పుల లాభము [illegible] లేక పోయినన్
"క్షితి పదిమేళ్ళు గన్గొనఁగఁ జేయుటే మేలొక"టంచుఁ బల్కరే!

దండుగ సేతుకాని యొక ధర్మము [illegible] జేయనంచు నీ
మొండితనంబునం [illegible] భావము నీకు చెల్లునే!
దండిగ ద్రవ్యమున్న [illegible] నీకు తే
లుండిన నాఁడు దుఃఖపడుచుండెద [illegible] లాభముండునే!

ఏదో జాడ్యము హెచ్చు[illegible] [illegible] జేర్పడ్డ భీతిల్లి [illegible]న్న
నీ దుస్సాధ్యపు దుర్గతిన్ గడువ [illegible] లీల జీవింతువో నం
నీ [illegible] [illegible]! [illegible] [illegible]ంబునన్
[illegible] [illegible] [illegible] [illegible] [illegible] వ్యాధీ!

[illegible] [illegible] [illegible]పారోగ్యమున్
[illegible] [illegible] [illegible] [illegible] [illegible] జీ
వనమున్ [illegible] [illegible] [illegible] [illegible] నాశనం
బును [illegible] [illegible] [illegible] [illegible] చేయుదువా ?

ఉపకారి [illegible] [illegible] [illegible] [illegible] గావించెడిన్
[illegible] [illegible] [illegible] [illegible] [illegible]ంబు, న
[illegible] [illegible] [illegible] [illegible] [illegible] విశ్వాసమున్
గ[illegible], [illegible] [illegible] [illegible]! [illegible] లోకంబునన్.

అరచేతిన్ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] చే
దు[illegible] [illegible] [illegible] [illegible] [illegible] నాకాశమం
దరయంగా బడి [illegible] [illegible] [illegible] [illegible]గనుం
దరి జారత్వముచం [illegible] [illegible] [illegible] [illegible]డగున్.

ఇంత ధ్యాతిన్ సుఖ[illegible] [illegible] [illegible] [illegible] [illegible]చేయు, నూ
రక భ్రాంతిం బడనేల [illegible] [illegible] [illegible] సెం
దక [illegible] జోదు; [illegible] [illegible] [illegible]సానాభిధానాన రూ
పకు[illegible]డంచున్ వచియింప[illegible] [illegible] ప్రార్థింపు మెల్లప్పుడున్.

తేనె టీగ

ధాతువే విశ్వంబులో [illegible] ప్రేమంబు జేసి, సం
భార [illegible] నొసంగుచు [illegible] ంటు, వ్యా
పారము [illegible] జేసికొంటు, కు
వ్యాకక [illegible] నీకె [illegible] గా!

తొలుత [illegible]
యేదొ [illegible]
బతుక [illegible]
భరము [illegible] !

లలిత [illegible] శిల్పనైపుణో
వీలసితు [illegible] చిత్రము [illegible] గా
బలుడన [illegible] కొన్ని గం
టలె [illegible] జాటంగన్.

దివ్యభావంబు లోకాలకెల్ల దిద్ది తీర్చు
కవి కులోత్తముని లలిత కవిత కంటె
చిత్ర రచనాధి నాథు నశేష జీవ
సంయుత ఘనకళా విలాసంబు కంటె
శిల్పి తల్లజు చలువరా శిల్ప కల్ప
నా విధానంబు కంటె, నీ నవ్య భవ్య
గేహ రచనా ప్రభావమ్ము కీర్తితమ్ము
నిస్తుల కళాకలాపమ్ము నీదు సొమ్ము.

మానవానీక వాస సీమలు వినూత్న
పరమ సాధన ప్రశాంతి విభాసితములు;
రమ్య బహుళ ప్రసూన పరాగ నిచి
త విలసితము నీదు నిలయతలము సుజనుల.

క్షీర సమ్మిశ్ర జల మెడసేయుటకును
గలదు కలహంసమునకే యఖండ శక్తి
ముమ్మరమ్ముగ సుమ సమూహమ్మునందుఁ
గ్రమ్ముకొనియున్న సుమనోరజమ్ము జిమ్ము
మధుర మకరందమును గ్రోల్చు మహిమ మహిని
నీకె చెల్లును నీ సాటి నీవె సూవె!

కొందఱు మందులు కృపణుం
డందురు నిన్నంతె కాని యాగుణమే నీ
యందున లేకుండిన నెటు
పొందుదురో తెలియరాదు పుష్పరసమ్మున్ !

సకలార్థ గ్రహణ ప్రవీణులై సహా సస్త్రులౌ నారతే
వికలం బౌనటు జేసి నీ స్వహితము సంప్రీత్యాత్ములై స్వార్థులై
మకరందంబు గ్రహింత్రు యతి హింసాకార్యమంచాత్మలో
సకటా! సుంతయు నైన చింతనము సేయంజాలరే చిత్రమా!

ఏల మహా ప్రయాసమున నెన్ని ప్రసూనములం జరించియో
చాల మరంద సంగ్రహము సల్పుదు వొక్క-క్షణంబు నైనమున్
గ్రోలక, దాన నీదు పసిపాపలు ప్రమోదమునుంట కానవా?
బేల ! యిఁకేల యట్టి యవివేకపుఁ గార్యము నీవు మింతటన్.

పూనికతో నిరంతరము పుష్పముల పాలను గూర్చు నైజమున్
మానక నీవు సంతు మధుమక్షిక ! రక్షణనేయ నెంచివన్
తేనె, త్వదీయ సంతతికి తృప్తిగఁ బెట్టుము దాఁచకింతయున్;
దానఁ బరోపకారము యథా విధిగా నెఱవేరదన్న, సం
తానము నొక్కెడన్ మధుసుధాతతి వేఱొక చోట నుంచుమా!

వివిధ పరిఫుల్ల సుమరాజ నికరములను
విరిగి కూర్చిన మధువేల విఱుగు నమ్మ!
చెపుమ జలబిందు వొక్కఁడేదుఁ జేరఁగాని
తక్ర మోగాన విఱుగు ముగ్ధములవోలె.

'ప్రబల మానవ సంతతి పాలఁ బడునొ
భయద భల్లూక కోఁగుల పాలఁ బడునొ
గండు చీమల దండుల గ్రాస మగునొ
యకట! నిరుపద్రవముగాఁ సుతాల్చి మనుచు
నాశ యేకోశమున లేశమైనఁ గాని'
ననుచు ననయమ్ము నెనలేని యార్తిఁ బొగిలి
కుమిలి ధీరతా గుణమేల గోలుపోవ
లీల క్రీఁగోలుఁడే జీవ పాలనమ్ము
సలుపు తేనెటీఁగరో! యింక కొంక వినుము.

ప్రేమ

నిష్కళంక మహాత్మ్యము నిరుపమాన
మగుచుఁ బూర్వజన్మ కృత మహా సుకృత ఫ
లమ్ము కలన మనోజనితమ్ము నైన
పరమ విశ్వాసమే ప్రేమ; కవుల యదియె.

చిత్రము ప్రేమరూపము విశిష్ట వశీకరణోన్నతి క్రియా
పాత్రము, శోకదూరము, కృపాగుణధామము, సౌఖ్యదమ్ము, న
క్షత్ర సుపూజ్యదాయకము, ధన్యయశః ఫలితమ్ము, ముక్తి
సూత్రము, సమ్మదావహము, సుస్థిరదివ్య పదార్థ మద్దిరా!

మధుర పరిమళ మీని సుమంబు వోలె
వెన్నెల నొసంగని సుధాంశు బింబము వలె
దేవతా రహితంబైన దేవళమ్ము
పగిది, ప్రేమశూన్యాత్మ నిష్ఫలము సుమ్ము!

సృష్టి కాంత శృంగార సంభారమును హర్ష్య
స్వాదు సురభిళ సుమ సంచయములఁ
బ్రేమ మయమూర్తి గాంచి, ప్రీతుఁడౌ, స్వచ్ఛంద
ప్రణయ పాఠ మంగుచుఁ బరఁగు కతన,

వివిధ జీవ వితాన మవిరళ ప్రేమతో
  సమదృష్టి వీక్షించు సతత మతఁడు
లోక సేవన కార్య లోలుఁడై యుంటయే
  యతని కత్యంత మోదావహమ్ము
మన హీనజాత్యుద్ధరణ ప్రతిబంధక
  వారణ మ్మాతని వ్రత నిరూఢి
సంఘ దురాచార సంస్క్రియా శీలత
  యాతనికి సహజ మైన గుణము
క్రోధ నైరాశ్య నైస్పృహ్య గుణవితతి క
తని మనోసీమ నొకయింత తావు లేదు :
శాంతి సంతోష దాక్షిణ్య సరస సద్గు
ణాల వాల మాతని హృదయాంబుజంబు.

ఆర్త జన మనః ఫలకమం దణఁగియున్న
రమ్య ప్రేమ స్వరూప దర్శనము గోరి
యఖిల జీవసేవనకృత్య మాచరించు
నొకని యనుమతిని గొని పరోపకృతిని
సలుపఁ డది ప్రేమ తత్త్వ రస ప్రవృత్తి.

ప్రేమ

ప్రేమోదంచిత దివ్యమానసున కీ విశ్వంబు సర్వస్వమున్
ప్రేమోద్యానము లీలఁ గన్పడు; తదాక్రీడస్థితంబౌ తరు
స్తోమంబే మహి జీవజంతు తతిగాఁ దోఁచున్, సదా యావనిన్
దామోదంబునఁ బ్రోదిసేయుట స్వకృత్యంబంచు భావించెడున్.

సద్యఃప్రఫుల్ల ప్రసవ గర్భ మధుమరం
    దముఁగ్రోసి భృంగంబు భ్రమరి కిడును
రమ్యవసంత విరాజమాన రసాల
    కిసలయంబులఁ బిక మొసఁగు సతికి
స్వాదు రసోపేత పరిపక్వ ఫలముల
    నేరి కీరము తన యింతి కిచ్చు
కోమలతర తృణాంకుర వితానము దెచ్చి
    యెలమిని హరిణంబు మృగికిఁ బెట్టు
కరి కరేణువు కందిచ్చు గ్రాస మవ్వుర !
ప్రేమతో హంస హంసికి బిసము లుంచు;
ఈవిధానంబు నంతయు నెంచి చూడ
ప్రకృతి ప్రేమ తత్త్వమ్మాచుఁ బరగుగాదె!

“నేటి సినిమా ప్రపంచాన చోటు లేదు”

కమ్రభావ వసంతపు కావ్య కుసుమ
హారముల్ కవితా లలితాంగి కొసగు
మధుర మధురార్ధక కవికుమార ! నీకు
నేటి సినిమా ప్రపంచాన చోటు లేదు.

నాట్య నిపుణత్వ విధిచేత నవ్య భవ్య
హావ భావ ప్రకటన మర్యాద చేత
తన్మయం దగిన నూత్న నట రత్నంబ ! నీకు
నేటి సినిమా ప్రపంచాన చోటు లేదు.

సరస సంగీత మాధురీ భరిత లలిత
జంత్ర వాద్య స్వనమ్ముచే సకల జన మ
నోహర మొనర్చు వీణావినోది ! నీకు
నేటి సినిమా ప్రపంచాన చోటు లేదు.

"నేటి సినిమా ప్రపంచాన చోటులేదు"

అతి మనోహర సౌందర్య మమరియుండి
లలిత కళలందు నైపుణి గలిగియుండి
భారత పతివ్రతా ధర్మ పథము నందు
పదము ద్రిప్పకుండిన మానవతిరో ! నీకు
నేటి సినిమా ప్రపంచాన చోటులేదు.

ప్రకృతి రమణీయ శోభా విరాజమాన
దృశ్యతతులార ! కృత్రిమాకృతులు లేక
సహజ సుందర రూపాన జనెన మీకు
నేటి సినిమా ప్రపంచాన చోటులేదు.

గాజురాల్ మాయపూసల గనికిఁ గాక
మేటి రాజాధిరాజ కిరీట భాగ
మందు వెలుగొందు నాణిముత్యంబ ! నీకు
నేటి సినిమా ప్రపంచాన చోటులేదు.

పరివేదనము

"'మా' యంచు పిల్లలు మాతకై పిలుపింప
నేయమ్మ ప్రాణాలు దీయఁగలరో ?
పాలు ద్రావుచు నుండు పసిపాపలను ద్రోసి
యే తల్లి మడియింప నెంచినారో ?
అలరారు చిన్నకూనలఁ బొట్టలోఁ బెట్టు
కొన్నట్టి యేమాత. గోయఁగలరో ?
బిడ్డల మేనులు ప్రేమతో నాకెడు
నే జననిని వధియింపఁ గలరో ?
దైవమా ! యిప్పు డెన్నింటి తలల, తొడిమ
లూడఁగానున్న పండులై యుండెనోక్కో ? ".
అనుచు మదిలోనఁ జింతించు మనసిదమ్మ
నేమి లాభము మా మొఱ నెవఁడు వినును ?

పాత మార్చు సంవత్సరాది పండువు రాక
ప్రాణాలపై నాశ గాపు బూన
సంక్రాంతి చనుదెంచు జాడ కన్పించినఁ
జెప్పఁగాఁ జాలని చింతమూగ
కొలువుఁ బడియుంత తెలియు వచ్చిన వేని
చావు మూడెనో యన్న జంకువు మూకు
'ఏవేళ పెంచెడి హీనుండు చంపునో'
యని జీవనము సంశయంబు మాకు
కాలమృత్యువు మాపాలఁ గలుగఁ బోదు
మాంస భోక్తల కృపఁబూను మాట లేదు
జీవహింస యటంచున జంక లేదు
బ్రదుకు దినగండ మాకు ప్రారబ్ధ మేమొ!

మీ యెదుటఁ గటారిఁ గొని మీ తెగవానిని జంపుచుండ 'న న్యాయ'మనియార్భటించి నోటులోర్చరో మానవులార! యట్టులే మా యెదుటఁ స్వజాతిని యమాంతముగా వధియింపుచుండు న న్యాయముఁగాంచియా మెదద లెక్క టి! యెంతటిగోడు జెందునో?

మును పెపుడో అశోకుఁడను భూపతి భూతదయా కలాపమునం దనఁదగి 'జీవహింస నెవఁ డాచరణంబును జేయరా' దటంచును ఘనమైన చట్టమును జొప్పడఁ జేసెను వేళమిందుఁ న ట్లొనరిచి మాదు సంతు విభుఁడొకఁడు వారలు గల్గరయ్యనో!

యోగ[illegible] [illegible] [illegible] చేయు మంద
కూడ జన[illegible] [illegible] కూరసేక
నెత్తి[illegible] [illegible] [illegible] [illegible]గావు
ఘాత [illegible] !

మరల నొక్కసారి [illegible] [illegible]
నవతరించుము మమ్ము [illegible]
రాత్రి గడచెను [illegible] [illegible]
[illegible] [illegible] సిద్ధ !

బ్రహ్మ [illegible] [illegible] [illegible] మా [illegible]ములను
[illegible] ! మా [illegible] [illegible]
మా [illegible] [illegible] [illegible] మరెంద
మింటిచో [illegible] [illegible].

కో[illegible] [illegible] [illegible] [illegible] [illegible] మాంసముం దిన
[illegible] [illegible] [illegible] [illegible], [illegible]ంబిక, యాదిశక్తి, కే
[illegible] [illegible] [illegible] [illegible] ? ప్రీతిఁ జెందునే ?
[illegible] [illegible] [illegible] [illegible]దునఁ గోయుయత్నముల్.

[illegible] [illegible] [illegible] దానమిచ్చి
[illegible] మారు [illegible] [illegible] దీనుఁ
జేయు [illegible] ? [illegible] [illegible] ?
అస్త్ర [illegible] [illegible] [illegible] యాత్మ [illegible] !

కటిక దుకాణముల్ గటతెర్చు [illegible]
    నెరపి మా జనముల్ [illegible] !
కొలువను ప్రశయము[illegible] జేసి
    మూడు సంతా[illegible] !
పండుగ దినము [illegible]
    దుర్నీతి మొద[illegible] !
మధ్యపానము రీతి [illegible]
    నమసెు చ[illegible] !
నోరు లేక మిత్రుల [illegible]
నిండు ప్రాణి [illegible]
గట్టి కట్టిడొ[illegible]
డనుచు మనవి జేసి [illegible]

తొక్కుడు బండి

నీరము గ్రోల వెన్నెదుసు, నిద్ర సమేసము జెంద, వింత యూ
హారము నైన గ్రోలను, సహాధ్వశ్రమముం జరియింతు, వెంతదూ
దూరపు యానమైన మది దూలవు తాలిమి, మీఁదుమిక్కిలిన్
నోర వారికింత విశ్రమమ్ము, కోరెడి దొక్కట సమీరుని సాయమే !

ఎగిరి నీపైన వ్రాలంగ నీఁగలైన
జారి పడిపోవునా యను శంక గలుగ
వెలయు నీదగు జనన కోమలత లేత
చూత పల్లవముల నైన సుందర సుమ
బృందముల నైన నిజముగఁ గ్రిందుసేయు.

‘జలజల’ మను నిస్వనమును
పలుకుచు సెలయేఱు వోలెఁ జను దేరంగా
‘మిలమిల’ యని మెరయుదువా
తొలికాలవు మెఱుపుతీగె తోడ సమంబై.

నీ స్వభావ మెఱుంగఁగా నెవనట్టి
యెంత ధీమంతు నైన నా[illegible] నగుని
కనికరింపవు; నిన్ను లో[illegible] స్వామి
చెప్పుచేతలఁ దలఁబోల్చు [illegible] నైన

విరియఁ బూచిన కుసుమ [illegible] సూడ్కి
కూర్మి నీ [illegible] గొన్న [illegible]
రవ్వంత మాసిన [illegible]
మున్నఁగా [illegible] గొన్న వాళ్లు
పరుల చేతులఁ జిక్కి [illegible] వన్న
గొప్ప [illegible] నాళ్లు
ముఖ్య మిత్రుఁ [illegible] నిన్నుఁ
గొంపోవ గుం[illegible]
[illegible] లేవని చెప్పు[illegible] నాళ్లు
ఎన్నొ నిష్ఠురంబుల [illegible] నాళ్లు
కాల మిాగతి వేగించు [illegible]
నీదు యానవ [illegible].

మారుని సొంపు [illegible] సుకుమారం [illegible] యింత జారఁగా
నారసి [illegible] ప్రేమ [illegible] యనాదరంబునన్
గోరిన వారికెల్ల నిను [illegible] రూపు మాపుఁగా
తీరముఁ జేరి యావలను [illegible] జేయుచొప్పునన్.

కటిక కోపంబు నీకేల కంటకంబ !
పరమ సుకుమార లావణ్య బాలపైని
తగదు తగదెందు నీవింత పగఁ దలంప
సఖ్యపడు మది మాకును సంతసంబు,

సింగమును గాంచి భయమొందు జింకరీతి
పంకమును జూచి నంతనే జంకుఁ జెంది
లేటుకునక స్వామి భుజమెక్కి దాగికొంచు
వంత భయమేల వచియింపు మమ్మ ! నీకు.

ఎందటి భారమో క్షమ వహించి భుజంబున మోసిమోసి స్వ
చ్ఛందపు జీవనమ్మునకు స్రష్టను బ్రార్థనఁ జేసిచేసి, నీ
యందము చందముందొఱఁగ నాత్మగతంబున గుందికుంది, యిం
కెందుల కీశకీర మని హీనత నొందకు శాంతి నొందుమా !

నిరుద్యోగి నిర్వేదము

[అతఁడు పట్టభద్రుఁడు. విద్యార్జనమునకు పిత్రార్జిత మంతయు విక్రయించి నాడు. ఖాయముగాని ఉద్యోగ మొకటి దొరకినది. అప్పుడే విద్యావతియు, ఫేషన్లకు అలవాటు పడినదియు నగు భార్య లభించినది. ఇరువురును నెలజీతము మిగులకుండా ఖర్చుచేసెడివారు. తనకు ఉద్యోగము పోయినది. సంసారము జరుగుటకు ఋణపడినాడు. ఇక నప్పు దొరకుటయు గూడ దుర్లభ మైనది. భార్య మునుపటివలెనే భోగలాలస ఐవది. అప్పుడతఁడు నిర్వేదము నొందు చున్నాఁడు.]

ఆంగ్లవిద్యను నేర్చి యును దినంబును కాఫీ
    కలవాటు పడినట్టి పొలతిగాని,
నిరతమ్ము 'షైరుకు' మరగియు 'టాకీలు'
    తరచు చూడఁగ నోపు తరుణి గాని,
దినమొక్క 'ఫేసను' దిద్దితీర్చుచు గృహ
    కృత్యంబు లంటని యింతిగాని
కన్నవారలు పంచి కలిమి గలారంచు
    విఱ్ఱవీగుచు నుండు వెలఁది గాని

విద్యకై పైతృకము నెల్ల విక్రయించి
ఉన్న ఉద్యోగ మది కూడ నూడిపోవ
నింటనుండు నిరుద్యోగి నై సమాత్ర
ముం దగదు భార్య యనుచు గారవము సేయు.

'అప్టుడేట్ ఫేషన్ల' కైన నిత్యంబులో
జీవనం బొక రోజు సేయవచ్చు
కాఫీహోటళ్లకు ఖర్చైన ధనముతో
హాయిగా బ్రతుకగ నా నాలుగునెలలు
ప్రతి రాత్రి సినిమాకు పోయిన సొమ్ము
సరిపోవు నాల్గుమాసముల వఱకు
పూటకొక్క విధాన భూషణంబులు కట్టు
కూలితో గడచును గొన్ని నెలలు
అకట! ఉద్యోగ మొసరించు నప్పుడు వాత
ముందు వెనుక జూడక భార్య మోజు కొఱకు
పనికిమాలిన దుర్వ్యయంబును బొనర్చు
కున్నచో నింత క్రమమొందకుందు సత్యము.

అయిపోయె 'హాయిరాయి' లని యనక మునుపె
మంచివి డజను తెప్పించినాను
'ఫేసుపౌడరు' నేటికే సరిపోవన,
వెంటనే యది కొని పెట్టినాను

శ్రోత్రరకము నేడు కొనవలె నని పల్కి
ముచ్చటగ 'గ్రామఫోను' దెచ్చినాను
కారులేక 'షికారు'కే రానన్న, దినము
బాడుగకారు నేర్పరచినాను

వేయిరీతుల నాగరికతా విన్నాణమందు
కొదువ లేకను సకలమ్ము సమకూర్చినాను
ఇన్ని చేసిన నిపుడామె యీసడించు
భర్త కనుకూలవతి కాని భార్యయేల?

ఉద్యోగ కాంక్షచే నూరూరు తిరుగుచో
నెంత కష్టమొ దాని కేమి తెలియు?
సంపాదనము లేక సంసార మీడ్చుచో
నెంత భారమొ దాని కేమి తెలియు?
ఋణపడి వెచ్చమ్ము నింటికి దెచ్చుచో
నెంత నీచమొ దాని కేమి తెలియు?
ఋణదాతలెల్ల గరుణలేక పీడింప
నెంత హైన్యమొ దాని కేమి తెలియు?
ఇంచుకయు ప్రస్తుత స్థితి నెఱుఁగలేక
ఔర! ఉద్యోగ సమయంబు నందుఁ గోలె
కొఱఁత లేకుండ సుఖియింపఁ గోరుఁగాని
భర్త శ్రమముల నొక్కింత పాలుగొనదు.

ఇంట నుండఁగ భార్య, "యిల్లాలి బ్రతికింపఁ
జాలక పెండ్లాడి" తేల యనును
బయటి కేగ హితులు "పైకమెవ్వ డొసంగు" నని
యిచ్చిన ఋణము నడుగుచుంద్రు
ఏకడ కేగిన, నెట్టి యుద్యోగంబు
'ఖాళి' లేదను వార్త కలుగుచుండు
ఏకతమ్మున నుండ, నేవిధో యోజనల్
హృదిఁ దవిలి బ్రదుకు హేయమగును

అకట యేలీల మనుగడ నరయువాఁడ?
జాయ నేవిధి పోషింపఁ జాలువాఁడ?
ప్రబల ఋణబాధ నేగతి బాయువాఁడ
నీచమైనట్టి బ్రతుకెట్లు నిలుపువాఁడ?

మొగలి పూలు*

పజిలు లేనటువంటి పత్రిక పత్రికే
చినిగిపోయిన మొండి చేటగాక
కాఫీహోటలు లేని గ్రామంబు గ్రామమే
పాడు బొంగల పల్లెకాదు గాక
టాకీ హాలులు లేని టౌనులు టౌనులే
పాపిష్ఠి నరక కూపాలు గాక
దొర చేయిబడని యూనిరి పొగాకు పొగాకె
చీకిపోయిన మండెపాకు గాక
తోడి గరలు లేని స్టూడెంటు స్టూడెంటె
అచ్చమైన వెంగళప్ప గాక
అపకృతిని సలుపని అధికారి అధికారె
పొలమునందు దిష్టిబొమ్మ గాక.

* ఈ పద్యాలు కేవలం హాస్యానికే కాని ఒకరి దూషణకు కాదు.

సైకిలు దొక్కెడు పదములు పదములు
మొరికె మీసము బెట్టు ముక్కు ముక్కు
సిగరెట్టు వెలిగించు చేతులు చేతులు
సెంటు గప్పులు వాయు శిరము శిరము
ఇడ్లీ సాంబారుపై హృదయంబు హృదయంబు
చేదు కాఫీ ద్రావు జిహ్వా జిహ్వా
ఫోను పాటలు విను వీనులు వీనులు
సినిమా నటిని జూచు కనులు కనులు
పొరుగు కాంతల కనుఁగీటు బుద్ధి బుద్ధి
తీరికై యుండి చీట్లాడు దినము దినము
కోర్టు వెంబడి దిరిగెడు గురుడు గురుడు
తండ్రి! ఇంగ్లీషు జెప్పించు తండ్రి తండ్రి.

జుబ్బ వుస్త్రీల్బెట్టు షోకిలా షోకిల
గుబ్బ లోలకు లుంచు గుమ్మ గుమ్మ
మదుర క్రాపును బెట్టు మనుజుండు మనుజుండు
'గౌరి తోక పైచేయు' తరుణి తరుణి
బూటు హాటు ధరించు పురుషుండు పురుషుండు
తల మేకులను దూర్చు కలికి కలికి
సినిమాలో నటియించు మొనగాడు మొనగాడు
జడ 'పేలికలు' గట్టు చాన చాన

బెడ్డు కాఫీని పీల్చేసు పెద్ద పెద్ద
*'గ్రేడు' చేసిన నేర్చిన చేడు చేడు
తన సతీమణి నేర్పించు గుసగుసు ఘుసఘుసు.
మూసి మొగుడు [illegible] మగువ మగువ.

గ్రుడ్డిగవ్వయు గాని గోడబొర్డు లవేల?
  తొట్టె మూతలకైన పెట్టరాదె
నోరు వాయీ లేని [illegible] లవేల?
  కుంకుమ పొట్లాలకు నిడరాదె
చేతివాతాగాని చెనటి [illegible] మేల?
  ముత్య సరాసరి పేట [illegible] రాదె
మంచి సెప్పర కీని [illegible] ధగమేల?
  [illegible] రాదె
బీదల నేడ్పించు పెట్టుబడిగొండ్లేల?
  నాభిశోష్యుల నిక్క నణగరాదె
'ఓటు' కై వంతెరలిడి యెన్నియో యెటుగక
'మా త్రి [illegible] తెలియరాని కోతలయ్యా
టాకీ [illegible] నేలమీద నీకట్టి
పెట్టుబడిదార్ల ప్రాణాలు పీకరాదె.

* పొగాకు గ్రేడింగు చేయుట ♦ సర్టిఫికెట్లు

మాతృ దాస్యము

ధర్మ మహాగ్లాని జనియించ దయదలంచు,
యవతరించెదనుట యేపాటి యగును నీకు;
రమ్ము ప్రతినను పాలించుకొమ్ము, మమ్ము
దుఃఖ దూరుల గావింపఁ దోడు పడుము.

నీకు క్రీడాస్థలంబునై నిఖిల లోక
ముల శిరోరత్నముగు మాతృభూమి నేఁడు
సిగ్గు వల గొనఁ దలయొగ్గి, చింతతోడ
మ్రగ్గుచున్నది నిను సదా మదిఁ దలంచి.

లీల భవదీయ మృదు మురళీ మనోజ్ఞ
శాంతి స్వాతంత్ర్య గీతికా స్వనము వినిచి
భారత స్వాంత సంతాప ప్రబల శూల
నాశమొనరింప రావేమి నాయ మయ్య !

కనఁగ భరతమాతృక క్షుధా గర్భ నేఁడు
నిండెఁ బరమాన్న మేడ లభించు నీకు;
ఇపుడు వస్త్ర పరాధీన లెంతు లిచట
చీర లెచ్చట హరియింతు చెప్పుమయ్య!

కలియె, అభినవ కంసుఁడై మెలఁగు కతన
భరత దేశము సంతాప సరసి మునిఁగి
కష్ట నక్రము చేత మ్రింగఁ బడు చుండె
భారత గజేంద్రుఁ బోషింపఁ బయన మగుము.

దానవుఁడు వారిదంబుల వలనవోలె,
దీనత, రుజా వితతి చేత దేశ నాశ
నంబు గావింపు చుండె, వైళంబ నీవు
ప్రేమ భూధర మెత్తవే సీమ లోన
సలుపు దింక రాసక్రీడ సదమలాత్మ!

స్వార్థ గంభీర జలధిలో సౌఖ్య తరణి
మునుఁగు చుండె, సజీవక ముందె కర్ణ
ధారివై ప్రాణుకొను మయ్య! దరిఁ జేర్చ
వారబడితి వేని సిందను బొందెదీవు.

భరత జనయిత్రి దుఃఖ నిశ్వాసనము వివశ
యేడ విహరింపు చుంటివో జాలివేణు;
భాగ్య గో గోప గోపికా ప్రతతి, కాల
బకుని చేఁ గటా! కబళింపఁ బడుచునుండె.

భరత పరతంత్ర దావాగ్ని ప్రజ్వరిల్లి
భారతీయ మనో వనవాటిఁ గాల్చు
నేఁడు; చనుదెమ్ము మా తల్లి యూడిగంపు
కారుచిచ్చు మాన్పి దండ గనిమసంగ.

మూర్ఖ దుశ్శాసనుండు కౌల్యస్త్రీల గౌర
వ, వసనముల నొలుచుచుండె; భరతదేశ
ద్రౌపదీదేవి మాన సంరక్షణమ్ము
సలుప రమ్ము దయాసింధు! సాధుబంధు!!

కర్షకా !

ప్రొద్దున లేచి, యెద్దులను బాగ [illegible] పొలంబున దున్ని, వేళకుం
జద్దినిఁ ద్రావి జీవితము హాయిగ శాంతిగఁ జేసికొందు; వే
పద్దులు సుద్దులుం గనఁగఁ [illegible] శాస్త్రమున్ వినా
అద్దిర ! ధన్యజీవనము హాలిక ! నీయది యే నిజంబుగా,

'మృగశిర యేగుదెంచె నిఁక [illegible] చల్లఁబుడున్ బునాస వే
యఁగవలె నొక్క వాన కురియంగనె [illegible] బాలంబుతోఁ
డుఁ గడఁగుదీవు విత్తనములన్ సమకూర్చఁగ, నాఁటినుండియే
తగులము సెందుదన్న! కృషిధర్మము నిర్వహణం బొనర్పఁగన్.

ఎంతటి కష్టముంబడి స్వవృత్తి నొనర్తువొ ప్రీతితోడ నీ
కంతటి సౌఖ్యమే యొదవునయ్య! సుభిక్షము [illegible] : గో
సంతతి స్వాదు దుగ్ధము లొసంగఁగ, ఫలించును సస్యపాళుల్, మన
శ్శాంతిగ; బాడి పంట వ్యవసాయపుసిద్ధి ! నీ యధీనమే.

తొలకరింపంగానె దూలంబులైనున్న
గొఱ్ఱు దింపి పసుపు కుంకుమ మలఁది
గుజ్జువేల్పుఁ బెట్టి కుడుము లుండ్రాళ్లను
బోసి, కృషిని సల్పఁ బోదు వీవు.

తల దువ్వి బంతి పూవులు కొప్పు నిండంగాఁ
బెట్టి యుదయ సూర్య బింబము వలె
గుండ్రగా నింతటి కుంకుమ బొట్టును
ముఖమున ధరియించి మురిపము మీఱ
కనులఁ గాటుకఁ బెట్టి గళమున మంచి గం
ధము బూసి పసపు పాదముల నలఁది
కరముల గొట్లును, గాళ్ల కండెలు నడి
యాలు భూషణములై యలరుచుండ
బంగ రంచయుఁ జిన్నెల పాలు గాగ
గళము మంగళ సూత్రానఁ గ్రాలుచుండ
వేళ కన్నపు దుత్తను గేలఁ దాల్చి
వచ్చు 'వంట బిడ్డ' వలె నీ భాగ్య కృషిక !

అఖిల మానవ జీవనాధారమై నిల
నిల్లు విమలవృత్తి సేద్య వృత్తి
యావదుర్వీశ రాజ్యాధికారశ్రీకి
చెలువైన సంపత్తి సేద్యవృత్తి

కర్షకా!

వివిధ వాణిజ్యాభి వృద్ధికే మూలమై
వెలుగునట్టిది కాదె సేద్యవృత్తి
దేశ దేశౌన్నత్య విస్తృతిధానమా
వ్యాత్యంపు మార్గమాత్ర సేద్యవృత్తి
అట్టి సేద్యవృత్తి కాధారభూతుండ
వీవ యౌదు వన్న! యెన్నిమేల!
నీవు లేక జగతి జీవనంబే లేదు
గడచు నొక్క త్రుటియు గడవదె!

భోగియొకాని, చాల ధనమున్నల పెద్దయొకాని, గొప్ప యు
ద్యోగియొకాని, భూధనకు లుత్తము లైనను గాని, నిక్కపుం
త్యాగియొకాని, నీ కృషికి నందరు దాసులె; నీదు ధర్మమే
సాగనినాడు లోకములు చల్లగ శాంతినహించి యుండునే!

సకల రాజ్యాంగ మను మహా సౌధమునకుం
గర్షక! పునాది నీ వౌదు కాదె, నీవె
క్రుంగి కృశియించి నట్టైన కూలిపోవు
పాదు శిథిలమై రాజ్యాంగ భవన మకట!

మొలక నెత్తిన పైరు మొదలంట నొక్కస్ర
మిడుతల దండులు త్రుంచివేయు
చక్కగాఁ బెరిగిన సస్యజాలము ననా
వృష్టి యొక్క మొదల నెండఁజేయు

మితిలేని యతివృష్టి మొదలైన యెట్టి వేళ
    పండనుండెడి వైద్యుల ననెనేయు
పండిన వైభవ పతులలో పురుషులలో
    నొక్క యాదరువు గాక నుపయోగకారియు
తలచప నీవిలి యెూతి బాధలను దాటి
నలిపిర కృషి యను యోగమున కృతార్థుడవుని
పంట యింటికి తెచ్చినగాని వచ్చు నటుల
కంట నతి కైచుకొనుచు కాపువవు.

ఉన్న పల్లె పభూమి, మరియాసన్నని కమ్మని పంటలెల్లఁ బై
నున్నది పాకనస్త్ర జనమూలమైన సల్వాదకోటు, లింక సే
మున్నను రైతు పోషణ నకున్నత శీలము, న్యాయదృష్టి, లే
కున్నవి; స్వీయ దేశమున శుద్ధతి కల్గుట యెప్పుడో కదా!

సేద్యంబు నెరవేర్పఁ జేసిన యత్నాకై
    మంచిక్షేత్రంబు లర్పించినావు
హెచ్చు పన్నిలేక యిల్లాలి మెడలోని
    పూస పుస్తెయు నమ్మివేసినావు
సంసార కష్టాల సంపదలే కపుడప్పు
    పసులనే విక్రయ పరచినావు
గొంతుకకు తిండికై కొంపను సైతము
    బెల్లడి తాకట్టు పెట్టినావు

శాంతి సంతోష ధీరతాస్థానమైన
నీదు హృదయాన చింతను నిలిపినావు
ధరలు పడిపోయి పంటలు తరిగిపోయి
శిస్తు లభివృద్ధి యాటచే సేద్యకాడ !

—'ఆణిముత్యాలు' నుండి.

మధూ !

[మధు నిరుపేద బాలిక. అవివాహిత. ఎడబాటు సహింపని మధుమనోహరుఁడు]

శాంత వసంతకాలమున సంతసమూరగ విచ్చు మల్లిపూ
వెంత మనోహరంబగుచు నింపులు సొంపులు గుల్కుచుండునో
అంత మృదుత్వమై—మధురమై—సొగసై—చెలువొందు నీ తనూ
కాంతియె నాకనుంగవకు గట్టిన యట్టుల నుండు నెచ్చెలీ !

పున్నమనాటి రే యుదయమ్ముంగను జాబిలి బింబముంబలెన్
వన్నె జెలంగు నీ వదనభాగమునంగల కుంకుమాంకమే
నెన్నటికైన నుమన్ మరతునే ! మధు ! నూత్నవిలాసహాస సం
పన్నత గల్గునీదు సుకుమారము నాహృది వీడ గల్గుదే !

నూతన కాంతి నంయుత మనోజ్ఞ వసంతమునన్ జిగిర్చెమన్
చూత దళాల కోమలత—సుందరసౌరభ శోభితమ్ము నౌ
లేత గులాబిసోయగము లీలగ దూలగ జేయజాలెడిన్
నీ తరుణంపు మైసొబగు నిత్య వినూత్న విలాస భాసినీ !

నే నెవరట్లు లుండెదను నిక్కము దెల్పు మటంచు గోర, 'నా
లోనని చేరుదీ' వనుచు లోచనముల్ గదలించి లీలగా
తేనియ లూరఁగా మిగుల తీయగ బల్కిన పల్కు లెప్పుడున్
మేనికి హాయియై ప్రతి నిమేషము నామది జ్ఞప్తి వచ్చెడిన్.

సలలిత మాధురీభరిత సౌరభసూనవితానమాలికా
విలసిత గుచ్ఛమట్లు కడుప్రేమముగా దలపోయు నీదు మం
జుల సుకుమారతా కలిత సుందరరూపము నప్పుడప్పుడున్
కలలను జూచి సమ్మదము గాంచెద-అంతియె-నా మనఃప్రియా!

నీతో తీయని పల్కులన్ బలుకగా నీ సోయగం బేతరిన్
బ్రీతిన్ గాంచగ, నీ సుధామధురపుం బ్రేమానులాపమ్ములన్
జేతో మోదముగా వినంగ, సతము న్నీ చెంత నుండంగ, నీ
చేతన్ భోజన మారగింప మనసా చిత్తమ్ములో నెపుడున్.

త్రుంపిన పువ్వు వోలె మొదలుం దెగవేసిన మొక్క పోలికన్
తెంపిన లేతతీవియ విధిన్ కృశియించెద నిన్ను వీడుచో-
పెంపెసలారఁగన్ మరల ప్రేమ కూరిమి పైకొనంగ, నీ
యింపగు మాధురీవచన మెప్పుడు విందునో యంచు నెంచెదన్.

ప్రేమ మనంగ నెట్టిదియో ప్రేమసుధా మధుపాన మెట్టిదో
ప్రేమ పవిత్రతా ఫలవివేచన మెట్టిదొ, ప్రేమ జీవితం
బేమొ యెఱుంగ లేవయితి వింతకు నుంతయు, నిప్పుడైన సు
ప్రేమ విధానమే నిఖిల విశ్వవిధాన మటంచు చెరింగితే!

కాలమా !

కాలమ! యేల త్రుళ్లెదవు కన్నును మిన్నును గానకుండ, పో
గాలము గాకపోయిన వికారపుకేతుల కట్టు, జుట్టులన్
చాలని మానముల్, తొడుగజాలని గుడ్డల, నెందు చెప్పగా
జాలని వింతపోకడల సమ్మతితోడ వెలుంగ జేతువే !

కాలమ! యేల పొంగెద వకారణపద్ధతిచే వినాశపుం
గాలము కాకయున్న కొరగాని విదేశ విలాస వైఖరిన్
తూలిన ధర్మముల్, బహుళ దుఃఖకరంబగు దాస్యవృత్తినిన్
పోలని జాతిభేదముల పూర్తిగ గూర్తువె నిర్భయమ్ముగాం.

కాలమ ! యేల యింతటి పొంకారెడి బుద్ధులు నీకు ? కానిచో
తాళగలేని కాటకము, తల్లడ మొందెడి ఘోరయుద్ధముల్
చాల విచిత్ర రోగములు, సర్వ జగమ్మున శాంతిభంగ మే
లీల వినోదలీల వెడలింతువు గొంతెము కోర్కె తోడుతన్.

ఏటికి కాలమా ! యిటుల నింత దురాగతచర్య నీకు ? న
ష్టులను బుట్టి ముంపరుల, నెందులకుం గొరగాని దేశభ్ర
ష్టాటుక మైన పండితుల, మూర్ఖత తా నెటొ పట్టినట్టి, కుం
డేటికి మూడు కాళ్ళ నెడి హీనుల నింకను పెల్వరింతువే !

ఏలనె కాలమా ! యిటు లయించెడి చేతలు నీకు ? లేనిచో
నీలుగు చాలు లేని యవివేకపు పెత్తనగాండ్ర, మానవా
ఖిల విరూప రాక్షసుల, ప్రేమయెఱుంగని కర్కశాత్ములన్
జాలియె లేని పాలకుల చాలగ వృద్ధి యొనర్తువే యిసీ !

